




ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY


## ఉమ్మడి కరీంనగర్ జిల్లా


శుక్రవారం, 17 ఏప్రిల్, 2026


## అంజన్న సన్నిధిలో జడ్జి సునీత బాధ్యతల స్వీకరణ

మల్యాల, ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర):

జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో జగిత్యాల ఫస్ట్ అదనపు సెషన్స్ జడ్జి సి. సునీత రవీందర్ రెడ్డి బాధ్యతలను ఘనంగా స్వీకరించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు స్వస్తి వేదమంత్రాలతో జడ్జి దంపతులను ఆహ్వానించారు. అనంతరం వారు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం స్వామివారి సాక్షిగా జడ్జి తన బాధ్యతలను స్వీకరించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా ఆలయ స్థానాచారి కపిందర్ జడ్జి దంపతులకు శేషవస్త్రం అందించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు అధికారులు, స్థానిక ఎస్ఐ నరేష్, ఏఎస్ఐ రమణారెడ్డి, టెంపుల్ సూపరింటెండెంట్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్ పాల్గొన్నారు




## హిందూ సమ్మేళనం



కరీంనగర్ బ్యూరో విజన్ ఆంధ్ర , ఏప్రిల్ 16:

కరినగర్ నగరంలో కిసాన్ నగర్ బస్తీలో చత్రపతి శివాజీ హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో ఘనంగా హిందూ సమ్మేళనం నిర్వహించారు. గోపూజతో కార్యక్రమం అనంతరం హిందూ సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళన కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆర్ఎస్ఎస్ కరినగర్ విభాగ ప్రచార ప్రముఖ్ తడి గొప్పల శంకరయ్య మాట్లాడుతూ సమాజంలో కులాల పేరుతో పెరుగుతున్న విభజన తో హిందువులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని , హిందూ సమాజం ఐక్యంగా ఉన్నప్పుడే దేశం , ధర్మం సుస్థిరంగా ఉంటుందన్నారు. ఐకమత్యత లేని కారణంగా నేడు ప్రపంచంలోని అనేక దేశాలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. హిందువులు ఐక్యంగా, సంఘటితశక్తిగా మారాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. హిందూ ధర్మం ఎంతో గొప్పదని,. సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రతి ఒక్కరు దేశభక్తి, జాతీయభావం పెంపొందించుకోవాలని సూచించారు. హిందూల ఐక్యతను బలోపేతం చేయడమే లక్ష్యంగా హిందూ సమ్మేళనాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని తెలిపారు. సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆర్ఎస్ఎస్ పిలుపునిచ్చిన మేరకు హిందూ సమ్మేళనాలు విజయవంతంగా కొనసాగుతున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్లు దేశం, ధర్మం, సంస్కృతి , సాంప్రదాయాల పరిరక్షణ కోసం నిరంతరయంగా పని చేసిందన్నారు. నేడు శతాబ్ది ఉత్సవాలలో భాగంగా పంచ పరివర్ధన్ కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేసిందన్నారు. సంఘం దేశహితం కోసం ఎల్లవేళలా పనిచేస్తూ ముందు కొనసాగుతుందన్నారు. రాష్ట్ర సేవికాసమితి ప్రాంత శారీరక్ ప్రముక్ లెక్కల రమ మాట్లాడుతూ హిందూ ధర్మం ఎంతో పురాతనమైనదని, హిందూ ధర్మం విశిష్టమైన చరిత్ర కలిగి ఉందన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. సనాత ధర్మ పరిరక్షణ మనందరికీ శ్రీరామరక్ష లాంటిదన్నారు. అనంతరం. ముఖ్యఅతిథిగా హాజరైన మంగళంపల్లి శ్రీనివాస్ శర్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సమ్మేళనము కార్యనిర్వహణ సమితి అధ్యక్షుడు పసుల మహిపాల్ ప్రధాన కార్యదర్శి , గాజుల కృష్ణ జన జాగరణ సమితి అధ్యక్షుడు , ఎన్నం శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి మేంగని రాజయ్య , ఉపాధ్యక్షులు ఉప కార్యదర్శులు , బస్తీ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు



ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక



## కన్నీటి బస్సు చక్రం

### 22 నుండి ఆర్టీసీలో సమ్మె సైరన్?

### ఆకలి కేకలు - ప్రభుత్వం వింటుందా?

### కష్టాల ఊబిలో స్టీరింగ్ పట్టిన చేతులు

### ఆర్టీసీలో 'మహాలక్ష్మి' వెలుగులు

### కార్మికుల జీవితాల్లో మాత్రం చీకట్లేనా?

### లోడ్ పెరిగింది.. లైఫ్ తగ్గింది అని బాధ

### విలీనం కాలా... వీడని బకాయిల గోల




**మొదటిపేజీ తరువాయి**

**రామగుండం ప్రతినిధి:**
**ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర)**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిజిఎస్ఆర్టిసి)లో మరోసారి సమ్మె సెగలు కనిపిస్తున్నాయి. తమ సుదీర్ఘ కాలపు డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం, యాజమాన్యం జాప్యం చేస్తోందని ఆరోపిస్తూ, కార్మిక సంఘాలు ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమవుతున్నాయి. వేల సంఖ్యలో ఉన్న కార్మికుల భవిష్యత్తు ఇప్పుడు సందిగ్ధంలో పడటంతో, రాష్ట్రవ్యాప్తంగా రవాణా వ్యవస్థపై దీని ప్రభావం పడే అవకాశం కనిపిస్తోంది. సమ్మెకు ఏప్రిల్ 22 నుంచి ఒక్క బస్సు కూడా డిపోల నుండి కదలదు అని పిలుపునిచ్చాయి సంఘాలు.

**ప్రధాన డిమాండ్లు ఇవే:**

వేతన సవరణ (పి.ఆర్.సి.) అమలు:లి 2017 మరియు 2021కి సంబంధించిన పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలని, కొత్త వేతన సవరణను అమలు చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.డీఏల విడుదల:లి గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న సుమారు 8 నుంచి 9 కరువు భత్యం వాయిదాలను తక్షణమే విడుదల చేయాలని కోరుతున్నారు.సిసిఎస్ నిధుల చెల్లింపు:లి కార్మికుల వేతనాల నుండి మినహాయించిన కో-ఆపరేటివ్ సొసైటీ నిధులను యాజమాన్యం ఇతర అవసరాలకు వాడటంపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఈ సొమ్మును వడ్డీతో సహా చెల్లించాలని వారు కోరుతున్నారు.అధిక పని ఒత్తిడి:లి 'మహాలక్ష్మి' పథకం అమలు తర్వాత బస్సుల్లో రద్దీ పెరిగినా, దానికి తగ్గట్టుగా కొత్త బస్సులు, సిబ్బందిని పెంచకపోవడంతో డ్రైవర్లు, కండక్టర్లు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు

**మొదటిపేజీ తరువాయి**




**కేంద్ర పనితీరును అడిగి తెలుసుకున్న**
**అడిషనల్ డీజీపీ చారు సిన్హా**
**నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని ఆదేశం**
**కరీంనగర్ భరోసా కేంద్రం తనిఖీ**

**కరీంనగర్ బ్యూరో విజన్ ఆంధ్ర , ఏప్రిల్ 16:**

లైంగిక వేధింపులకు గురైన మహిళలు, చిన్నారులకు సురక్షితమైన వాతావరణంలో చేయూతను అందించి, వారిలో ఆత్మస్థైర్యం నింపేందుకు 'భరోసా' కేంద్రాలు కొండంత అండగా నిలుస్తున్నాయని రాష్ట్ర అడిషనల్ డీజీపీ (సీఐడీ అండ్ ఏసీబీ) చారు సిన్హా పేర్కొన్నారు. గురువారం నాడు కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా కొత్తపల్లిలో ఉన్న 'భరోసా' కేంద్రాన్ని ఆమె సందర్శించి, క్షేత్ర స్థాయిలో అందుతున్న సేవలను తనిఖీ చేశారు. ? కేంద్రంలోని ప్రతి విభాగాన్ని సందర్శించిన అడిషనల్ డీజీపీ, సిబ్బందితో మాట్లాడి పనితీరును సమీక్షించారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన ఆమె, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. బాధితులకు తక్షణ న్యాయ సహాయం, కౌన్సిలింగ్ అందించడంలో ఏమాత్రం జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. ?ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..తెలంగాణ పోలీసు శాఖలోని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలు మంచి సత్ఫలితాలను ఇస్తున్నాయి. లైంగిక వేధింపుల కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా పక్కాగా ఆధారాలను సేకరించాలన్నారు. బాధితులకు ప్రభుత్వం నుండి అందాల్సిన నష్టపరిహారం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 2024 డిసెంబర్లో ప్రారంభమైన ఈ కేంద్రం, బాధితులకు పోలీస్ స్టేషన్లు మరియు ఆసుపత్రులకు తిరిగే ఇబ్బంది లేకుండా ఒకే చోట అన్ని సేవలు అందించడం అభినందనీయమన్నారు. తనిఖీ అనంతరం భరోసా కేంద్రం ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ వెంకటస్వామి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ పుల్లయ్య, ఎస్సై అనూష, భరోసా కేంద్రం సిబ్బంది మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 17.04. 2026

## హెల్మెట్ మర్చిపోవద్దు

**ట్రాఫిక్ సీఐ రాజేశ్వరరావు**



**రామగుండం ప్రతినిధి:**
**ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర)**

గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో గురువారం ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక హెల్మెట్ తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ రాజేశ్వరరావు వాహనదారులకు రోడ్డు భద్రతపై కీలక అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, ఇది కేవలం జరిమానాల నుండి తప్పించుకోవడానికి మాత్రమే కాకుండా ప్రాణ రక్షణ కోసం ఎంతో అవసరమని ఆయన స్పష్టం చేశారు. చాలా మంది వాహనదారులు నిర్లక్ష్యంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తూ ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ సిబ్బందితో కలిసి రోడ్డుపై వెళ్లే ప్రతి వాహనదారుడిని ఆపి, నిబంధనలు పాటించని వారికి కౌన్సెలింగ్ నిర్వహించి ట్రాఫిక్ నిబంధనల పట్ల చైతన్యపరిచారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో హెల్మెట్ లేని వారికి జరిమానాలు విధించడంతో పాటు, భవిష్యత్తులో ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని, ఇంటి నుండి బయటకు వచ్చేటప్పుడు హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకోవాలని సీఐ రాజేశ్వరరావు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. లోకల్ ట్రాఫిక్ సిబ్బంది ఈ తనిఖీల్లో చురుగ్గా పాల్గొని వాహనదారులకు దిశానిర్దేశం చేశారు

## నిధుల దుర్వినియోగానికి చెక్

**రామగుండం మేయర్ మహంకాళి స్వామి**



రామగుండం ప్రతినిధి: ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర)

రామగుండం నగర పాలక సంస్థ సొంత వాహనాలు, సిబ్బందితో ప్రధాన కాలువల్లో పూడిక తీత పనులు చేపడుతూ, కాంట్రాక్టుల పేరిట జరిగే నిధుల దుర్వినియోగానికి చెక్ పెడుతున్నామని మేయర్ మహంకాళి స్వామి తెలిపారు. 40వ డివిజన్ ఉల్లిగడ్డల బజార్‌లో స్థానిక కార్పొరేటర్ జయప్రదతో కలిసి పర్యటించిన ఆయన, గతంలో తూతూమంత్రంగా జరిగిన పనుల వల్ల మురుగునీరు ఇళ్లలోకి వచ్చేదని, అందుకే ఈసారి స్పెషల్ డ్రైవ్ ద్వారా శాశ్వత పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. డ్రెయిన్ ఆక్రమణలు ఉన్నప్పటికీ ప్రత్యామ్నాయ మార్గాల్లో పూడిక తొలగిస్తున్నామని, ప్రజలు కాలువల్లో చెత్త వేయకుండా సహకరించి స్వచ్ఛ రామగుండం ఏర్పాటులో భాగస్వాములు కావాలని కోరారు. ఏళ్ల తరబడి నిలిచిపోయిన పూడికను భారీ యంత్రాలతో తొలగించి ఎప్పటికప్పుడు తరలిస్తుండగా, మేయర్, అధికారులు స్వయంగా శ్రమదానం చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొనగా, లయన్స్ క్లబ్ ప్రతినిధులు అల్పాహార సౌకర్యం కల్పించారు. నిధుల ఆదా లక్ష్యంగా సాగుతున్న ఈ పనులను పాలకవర్గం దగ్గరుండి పర్యవేక్షిస్తూ వర్షాకాలానికి ముందే కాలువలను సిద్ధం చేస్తోంది.

## ఇంటర్ ఫలితాల్లో మెరిసిన శ్రీవిన్యా



రామగుండం ప్రతినిధి: ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర)

యైటింక్లయిన్ కాలనీకి చెందిన ఆంద్రస శ్రీ విన్యా పటేల్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో 468మార్కులు సాధించి, రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. ఈ విశేష ప్రతిభను అభినందిస్తూ గురువారం మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. సాధారణ డ్రైవర్ వృత్తిలో ఉన్న లక్ష్మణ్–సుమలత దంపతుల కుమార్తె అయిన శ్రీ విన్యా, గతంలో పదో తరగతిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. కరీంనగర్‌లోని కాకతీయ జూనియర్ కళాశాలలో ఎం.పి.సి చదువుతున్న ఆమె, క్రమశిక్షణతో కూడిన కఠోర శ్రమ వల్లే ఈ అద్భుత ఫలితాన్ని సాధించినట్లు సంఘ సభ్యులు కొనియాడారు.

## ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించాల్సిందే

**- ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్ కుమార్**



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 16 ( విజన్ ఆంధ్ర )

ఇబ్రహీంపట్నం మండలంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్సై నవీన్ కుమార్ అన్నారు.ఇబ్రహీంపట్నం మండలం లో పెరుగుతున్న రోడ్డుప్రమాదాలు నియంత్రణకు ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్ కఠిన సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో 2026 సంవత్సరం ప్రారంభం నుండి ఇప్పటివరకు మొత్తం 6 రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయి. ఈ ప్రమాదాల్లో ఒకరు మరణించగా, 6 మంది తీవ్రంగా గాయపడ్డారు. మరో 10 మంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు.రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు మరియు వాహనదారుల ప్రాణ రక్షణ కోసం ఇబ్రహీంపట్నం పోలీసు అధికారులు పలు కీలక సూచనలు జారీ చేశారు.వాహనదారులు అతివేగంగా డ్రైవింగ్ చేయకూడదని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం పూర్తిగా నిషేధమని హెచ్చరించారు. రాంగ్ రూట్‌లో ప్రయాణించడం వల్ల ఇతరులకు ప్రమాదం కలుగుతుందని తెలిపారు.మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. కారు డ్రైవింగ్ చేసే వారు సీటు బెల్ట్ ధరించాల్సిందేనని చెప్పారు. అలాగే బైక్‌పై ఇద్దరి కంటే ఎక్కువ మంది ప్రయాణించకూడదని, అన్ని వాహనాలకు ఇన్సూరెన్స్ తప్పనిసరి అని స్పష్టం చేశారు.ఈ సూచనలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్ తెలిపారు.

## మల్యాలలో 'ప్రజా పాలన - 99 రోజుల యాక్షన్ ప్లాన్' సమావేశం



మల్యాల, ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర):

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన – ప్రగతి నివేదిక 99 రోజుల యాక్షన్ ప్లాన్" పై అవగాహన సదస్సును గురువారం మల్యాల కేంద్రంలో అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.ఈ సందర్భంగా డీఆర్డీఓ రఘువరన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడటమే ఈ యాక్షన్ ప్లాన్ ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎంపీడీఓ స్వాతి ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ప్రభుత్వం ప్రజల చెంతకు పాలనను తీసుకువచ్చేందుకు చేస్తున్న కృషిని ఈ సందేశం ద్వారా వివరించారు.? ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, మహిళా సంఘాల సభ్యులు, రైతు సమన్వయ సమితి సభ్యులు మరియు యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలిరావాలి - పట్టణ అధ్యక్షుడు జనగం శ్రీనివాస్



మల్యాల, ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర):

ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ పట్టణ అధ్యక్షుడు జనగం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం మల్యాల మండల కేంద్రంలోనిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.?ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, కేసీఆర్ సభకు మల్యాల పట్టణం నుండి పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. సభకు సంబంధించిన ఏర్పాట్లపై ఈ సమావేశంలో నాయకులతో సుదీర్ఘంగా చర్చించారు. కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ, ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి సభను గ్రాండ్ సక్సెస్ చేయాలని సూచించారు.?ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రజల సూచనలతో మెరుగైన పాలన

**=జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**

పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్–16(విజన్ ఆంధ్ర)

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎంబీ గార్డెన్స్‌లో గురువారం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత "ప్రజా పాలన" పేరిట పారదర్శకంగా, ప్రజల సమస్యలకు దగ్గరగా ఉండే విధంగా పాలన కొనసాగుతోందన్నారు.ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం పంపిణీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పింఛన్లు, గృహ జ్యోతి పథకం, రూ.500లకు గ్యాస్ సిలిండర్, ఇందిరా మహిళా శక్తి కింద వడ్డీ లేని రుణాలు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు.ఈ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేయాలనే లక్ష్యంతో "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" పేరుతో 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల నుండి సూచనలు స్వీకరించి, వాటి ఆధారంగా కార్యక్రమాలను మెరుగుపరుస్తామని చెప్పారు.మున్సిపల్ వార్డుల్లో ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి తక్షణ పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పథకాల అమలులో లోపాలు గమనించినప్పుడు వెంటనే యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఇటీవలి కాలంలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో, అవి తీవ్రవాద దాడులు లేదా ఇతర వ్యాధుల కంటే ఎక్కువ ప్రాణనష్టం కలిగిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణకు సమిష్టి కృషి అవసరమని పేర్కొన్నారు.రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు ప్రభుత్వం "ఏరైవ్–ఏలైవ్" కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌ను నివారించడం, ఓవర్ స్పీడింగ్ తగ్గించడం, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించడం వంటి ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల సమయంలో "గోల్డెన్ అవర్"లోపు బాధితులను ఆసుపత్రికి తరలిస్తే "రహ వీర్" పథకం కింద రూ.25,000 ప్రోత్సాహకం అందిస్తామని తెలిపారు. అదేవిధంగా, బాధితులకు సమీప ప్రైవేటు ఆసుపత్రుల్లో రూ.1.5 లక్షల వరకు ఉచిత వైద్యసేవలు అందించే సదుపాయం ప్రభుత్వం కల్పించిందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డిసిపి రాంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త కోర్టు ప్రారంభంతో ప్రజలకు వేగవంతమైన న్యాయ సేవలు..

పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్–16(విజన్ ఆంధ్ర)

పెద్దపల్లి జిల్లాలో అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కమ్ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు నూతనంగా ఏర్పాటు చేయబడిన సందర్భంగా ఏప్రిల్ 17న ఉదయం 9.30 గంటలకు వర్చువల్ విధానంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించబడనుందని ప్రధాన జిల్లాడ సెషన్స్ న్యాయమూర్తి సునీత కుంచాల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి గౌరవ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అలిశెట్టి లక్ష్మీ నారాయణ (పెద్దపల్లి అడ్మినిస్ట్రేటివ్ జడ్జి) ముఖ్య అతిథిగా వర్చువల్ విధానంలో కోర్టును ప్రారంభించనున్నారని, ఇతర గౌరవ హైకోర్టు న్యాయమూర్తులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు.ఈ నూతన కోర్టు ప్రారంభంతో ప్రజలకు న్యాయ సేవలు మరింత సులభంగా, వేగవంతంగా అందుబాటులోకి వస్తాయని, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## చిగురుమామిడి లో ఘనంగా నాటక రంగ దినోత్సవం

విజన్ ఆంధ్ర : చిగురుమామిడి :(ఏప్రిల్ 16)

చిగురుమామిడి మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద కళాకారుల కమిటీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో తెలుగు నాటక రంగ దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి టెంకాయ కొట్టి పూజా కార్యక్రమం తో పాటు పాటలు పాడి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరామోజు రాజ్ కుమార్ మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం పంతులు జన్మదినం సందర్భంగా 2007 నుండి ఏప్రిల్ 16 ను తెలుగు నాటక రంగా దినోత్సవం గా ప్రభుత్వం ప్రకటించడం చాలా సంతోషమైన విషయమే కానీ మన సంస్కృతి సంప్రదాయాలను ఇతిహాసాలను జానపదాలను వేష భూషణాలతోని రంగులద్దుకుని ఆ పాత్రలో లీలమై దానికి జీవం పోస్తూ కళ్ళకు కట్టినట్టు చూపెట్టె కళాకారులు ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండానే అహర్నిశలు సమాజా మనుగడకై కృషి చేస్తున్నారు అలాంటి 50 సంవత్సరాలు దాటిన కళాకారులకు నెలకు 5000 రూపాయల పింఛను ఇవ్వాలి యువ కళాకారులను ప్రోత్సహిస్తూ వారికి నెలకు 15 వేల రూపాయల జీవనాభివృద్ధి కల్పించాలి కళాకారులకు వారు ఉపయోగించే భుషణలు,మేకప్ సెట్టు, వాయిద్య పరికరాలు, సౌండ్ సిస్టం తదితరమైనవి ప్రభుత్వం ఉచితంగా అందించాలి మండల మరియు పట్టణ కేంద్రాలలో కళావేదికను ఏర్పాటు చేయాలి అని ప్రభుత్వాన్ని నాయకులను కోరారుఈ కార్యక్రమంలో రాజకుమార్ తో పాటు మండల కమిటీ ప్రధాన కార్యదర్శి రాధరపు సంపత్, జిల్లా సహాయ కార్యదర్శి చందబోయిన పరశు రాములు,మండల సహాయ కార్యదర్శి కూతడి కొమురయ్య,గౌరవ సలహాదారు నిలిగొండ కిషన్, మల్లం శ్రీనివాస్,చొప్పదండి సుధాకర్,మొగిలి బొందయ్య, గందె రాములు,విశ్వనాథం సత్తయ్య, పోలోజు కుమారస్వామి,నిలిగొండ సదానందం,అనువోజు బాలకృష్ణమాచారి తదితరులు పాల్గొన్నార

## ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణకు సమగ్ర ఏర్పాట్లు చేయాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి శారద.**

ఎద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్-16(విజన్ ఆంధ్ర)

జిల్లాలో నిర్వహించనున్న ఓపెన్ స్కూల్ 10వ తరగతి మరియు ఇంటర్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి శారద సూచించారు.గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సంబంధిత శాఖల అధికారులతో ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఏప్రిల్ 20 నుంచి 27 వరకు జరిగే పరీక్షలకు జిల్లాలో మొత్తం 11 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల వద్ద చట్టం-వ్యవస్థను కట్టుదిట్టంగా అమలు చేయడానికి 163 బిఎన్ఎస్ సెక్షన్ అమలు చేయాలని, కేంద్రాల సమీపంలోని జిరాక్స్ దుకాణాలను మూసివేయాలని సూచించారు.

## షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయిన మొక్కజొన్న పంటను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు

విజన్ ఆంధ్ర

: చిగురుమామిడి:(ఏప్రిల్ 16)



విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా చేతికొచ్చిన మొక్కజొన్న పంట షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా కాలిపోయిందని బాధిత రైతు బొల్లి లింగయ్యకు లక్ష రూపాయల తక్షణ నష్టపరిహారం అందజేసి,విద్యుత్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య డిమాండ్ చేశారు.చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో బుధవారం కాలిపోయిన మొక్కజొన్న పంటను బిఆర్ఎస్ పార్టీ నాయకుల బృందం బాధిత రైతులతో కలిసి ప్రమాదం జరిగిన తీరును గురువారం పరిశీలించారు..ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లి వేణు,బీసీ సెల్ మండల అధ్యక్షుడు అనుమడ్ల సత్యనారాయణ, మాజీ మండల కో ఆప్షన్ మక్బుల్ పాషా,కూతురు శరభందర్ రెడ్డి, దోనపాటి కృష్ణారెడ్డి,దామ శ్రీనివాస్,ఎడెల్లి సంపత్,వార్డ్ సభ్యుడు ఆగయ్య,పిల్లి యాదగిరి,కూతురు వెంకట్ రెడ్డి, తిరుపతిరెడ్డి బుచ్చయ్య,తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేద్దాం



**డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకోవాలి**

**రోడ్లపై బాధ్యతగా మెలగాలి**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**

కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో)

ఏప్రిల్ 16..రోడ్డు ప్రమాదాల నివారణకు అందరం కృషిచేద్దామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం అరైవ్ - అలైవ్ కింద రోడ్ సేఫ్టీ పై అవగాహన సదస్సును రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీలో వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు.దీనికి ముఖ్య అతిథిగా లిఅదనపు కలెక్టర్లి హాజరై మాట్లాడారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటించకపోవడం ప్రమాదాలకు ముఖ్య కారణమని పేర్కొన్నారు.డ్రైవర్లు తప్పనిసరిగా కంటి పరీక్షలు, శారీరక పరీక్షలు చేసుకోవాలని సూచించారు.గడువు దాటిన వాహనాలను రోడ్లపైకి రాకుండా చూడాలని రవాణాశాఖ అధికారులకు సూచించారు.డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తూ మద్యం తాగి వాహనాలు నడపకుండా చూడాలని పోలీస్ అధికారులు సూచించారు.వాహనదారులు బాధ్యతగా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన గోల్డెన్ అవర్ (ఆస్పత్రికి తీసుకెళ్లే) లోపు చేయాల్సిన ప్రాథమిక చికిత్స పై ప్రజలకు అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు.మన పరిధిలో రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఆర్టీసీ ఆర్ఎం రాజు మాట్లాడుతూ.మనదేశంలో ఏటా రెండు లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని పేర్కొన్నారు. సురక్షిత ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సుల్లో వెళ్లాలని వివరించారు.లిరవాణా శాఖ ఉప కమిషనర్లిపెద్దింటి పురుషోత్తం మాట్లాడుతూ.. అతివేగం, అజాగ్రత్త, నిద్రలేమి, మైనర్లు వాహనాలు నడపడం కారణంగానే రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగు తున్నాయన్నారు. ఎదిగిన పిల్లలు కళ్ళముందే చనిపోతే తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతంగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదరహిత తెలంగాణకు కృషి చేయాలన్నారు. లిరహవీర్లి పథకానికి శ్రీకారం చుట్టాయన్నారు.ఆరోగ్యశ్రీ వర్తించే అన్ని ఆసుపత్రుల్లో రహవీర్ కింద రూ.లక్షన్నర వరకు వైద్య సహాయం అందిస్తారని వివరించారు. క్షతగాత్రులను ఆస్పత్రుల్లో చేర్చిన వారికి రహవీర్ కింద 25 వేల బహుమతి అందిస్తారని తెలిపారు.తల్లిదండ్రులకు రోడ్డు భద్రతా నిబంధనలను విద్యార్థులు వివరించాలని సూచించారు.ఈ సందర్భంగా వైద్యులు సిపిఆర్ చేసే విధానం చేసి చూపించారు.ఈ కార్యక్రమంలో డీటీవో శ్రీకాంత్ చక్రవర్తి, ఆర్డీవో మహేశ్వర్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, వాగేశ్వరి ఇంజనీరింగ్ కాలేజ్ సెక్రటరీ గంద్ర శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్ వినోద్ స్థానిక సర్పంచ్ గుజ్జుల శ్వేతా రెడ్డి, రోడ్డు రవాణా శాఖ , వైద్య , ఆర్ అండ్ బి అది కారులు, ఇతరులు పాల్గొన్నారు

## విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షుడు



ముత్తారం,ఏప్రిల్ 16(విజన్ ఆంధ్ర)

ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో పెరిక కులస్తుల ఆరాధ్య దైవమైన చిన్నయ్య-పెద్దయ్య విగ్రహ ప్రతిష్టాపనలో కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలువేరు జ్యోతి లక్ష్మణ్,మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్ ,సీతంపేట సర్పంచ్ ఇండ్ల కృష్ణవేణి సదయ్య,ఉప సర్పంచ్ దొంతుల రాకేష్,జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తాళ్లపల్లి కుమారస్వామి,వార్డు సభ్యులు కలవైన దేవరాజ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజేందర్,గొర్ల వెంకన్న,గొర్ల కొమరయ్య,అలిశెట్టి రాంబాబు,గొర్ల వెంకటేష్ పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో ముస్తాబాద్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం



విజన్ ఆంధ్ర, ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మేజర్ గ్రామ పంచాయతీలో ఎంపీ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఘనంగా శ్రీకారం చుట్టారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు, గౌరవ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఎంపీ నిధులతో చేపడుతున్న ఈ పనులను బీజేపీ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేస్తూ, తమ గ్రామ అభివృద్ధికి ఇది మంచి ముందడుగు అని అభిప్రాయపడ్డారు. ముస్తాబాద్ గ్రామ అభివృద్ధికి ఈ కార్యక్రమం మరో కీలక అడుగుగా నిలిచింది.



## ప్రజా పాలన ప్రగతి పాలనతో గ్రామాలలో సమస్యల పరిష్కారం

**-ఎంపీడీవో జగదీష్**

విజన్ ఆంధ్ర, మల్లాపూర్ 16:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి పాలన గ్రామాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీడీవో జగదీష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భాగంగా నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, సన్న వడ్ల బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ఆరోగ్యం, విద్య అనే పలు అంశాలపై సమావేశం సమీక్ష నిర్వహించారు. అనంతరం రాబోయే రోజులలో గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి నివేదించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మెట్పల్లి ఆర్డీవో జీ నరసింహారావు పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు చిట్యాల లక్ష్మణ్, తోట శ్రీనివాస్, తేలు నరేష్, రాజేశ్వర్, నారాయణ, రాజేందర్, వెంకటేష్, వసంత, ఆయా గ్రామాల సర్పంచులు వార్డ్ మెంబర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

విజన్ ఆంధ్ర, మల్లాపూర్ 16:

మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పలత గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మొక్కజొన్న పంటను కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నూతిపెల్లి రాజం తదితరులు పాల్గొన్నారు.

**మొక్కజొన్న కొనుగోలు కేంద్రం రెండుసార్లు ప్రారంభం..**

కాగా గత వారం రోజుల క్రితం మండల కేంద్రంలో కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించిన కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు కనీసం కొనుగోలు ప్రారంభించలేరు. గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పలత కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వెంటనే సహకార సంఘం అధికారులు మొక్కజొన్న కొనుగోలు చేసేందుకు సన్నాహాలు చేపట్టారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ప్రారంభించిన తర్వాత గత వారం రోజులుగా అటువైపు సంబంధిత అధికారులు ఎవరు రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇదే విషయమై రైతులు పలుమార్లు అధికారులను అడిగిన కనీస స్పందన ఇవ్వలేదు. ఇరువురు పార్టీల కొనుగోలు రాజకీయ పరిణామంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కనీసం ఇప్పటికైనా మొక్కజొన్న కొనుగోలు వేగవంతం చేయాలని రైతులు కోరారు.

## మల్లాపూర్ లో పోతురాజు విగ్రహ ప్రతిష్టాపన



విజన్ ఆంధ్ర, మల్లాపూర్ 16:

మండల కేంద్రం పెద్ద చెరువు సమీపంలో శ్రీపోతురాజు స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ దేవతల రక్షకుడిగా, గ్రామ ప్రజల ఆశీర్వాదంతో పోతురాజు విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.ఈ సందర్భంగా సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామదేవతల (గంగమ్మ, పోలేరమ్మ) తమ్ముడిగా పోతురాజును భావిస్తారని,బోనాల పండుగలో పోతురాజుల పాత్ర ఎంతో ప్రధానమైనది అని అన్నారు.ఈ కార్యక్రమం లో ద్యావతి ఉమేష్, ద్యావతి శ్రీనిత్, ద్యావతి శ్రీనివాస్, ద్యావతి ప్రణయ్,,దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సంగ రాజం యాదవ్,బీ.జే.పీ మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు పూండ్ర లక్ష్మా రెడ్డి,భా.రా.స నాయకులు ముద్దం శరత్ గౌడ్, వార్డు సభ్యులు కొంపెల్లి రాకేష్,ముష్కరి రమేష్,ఎం. డీ.షబ్బీర్,ముత్యాల గంగరాజం,అల్లె చంద్రయ్య, భుక్యా శేఖర్,,శనిగారపు నరేష్ క్యాతం శ్రీనివాస్ రెడ్డి,గడ్డం శ్రీనివాస్ రెడ్డి, బండారి రమేష్,ఎర్ర భూమయ్య, తొగరి నరేష్,సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**-జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్**

విజన్ ఆంధ్ర, మల్లాపూర్ 16:



టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మల్లాపూర్ మండల కేంద్రం పీఎస్సీలో క్షయ వ్యాది ,గ్రస్తులకు వైద్య శిబిరము నిర్వ హించారు.ఈ వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. క్షయ వ్యాధి బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సలహాలను సూచించారు. రెండు వారాలకు మించి దగ్గు, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం, తెమడలో రక్తం పడటం, చాతిలో పట్టేసినట్టు ఉండడం ఇలాంటి లక్షణాలు ఉన్నప్పుడు దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి విచ్చేసి తగు పరీక్షలు చేయించుకొని మందులు వాడాల్సిందిగా సూచించారు.ఈ వైద్య శిబిరంలో మండలానికి చెందిన వివిధ గ్రామాల ప్రజలు 92 మందికి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించి తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశామని డాక్టర్ వాహిని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ వాహిని , జిల్లా కోఆర్డినేటర్ కట్ట హరీష్, కమిటీ హెల్త్ ఆర్గనైజర్ లింగ రామ్మోహన్, టిబి సూపర్వైజర్ ఆంజనేయులు, ల్యాబ్ టెక్నీషియన్ ఉమాదేవి స్టాఫ్ సుమలత, ఫార్మసిస్ట్ మహేశ్వరి హెల్త్ అసిస్టెంట్, శ్రీనివాస్ ,విక్రమ్ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## లక్ష్యాలను 100శాతం సాధించడంలో సెర్ప్ సిబ్బంది కృషి చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్-16(విజన్ ఆంధ్ర)

స్వశక్తి సంఘాల ఆదాయాభివృద్ధికి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను 100 శాతం సాధించేందుకు సెర్ప్ సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సెర్ప్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...గత ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ లింకేజీ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా సంఘాల కవరేజ్‌లో పెద్దపల్లి జిల్లా అగ్రస్థానంలో నిలవడం గర్వకారణమని తెలిపారు.ఈ విజయానికి కారణమైన సిబ్బందిని అభినందించారు.అదే స్ఫూర్తితో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి రుణాల పంపిణీ, రికవరీలో జిల్లా ముందంజలో నిలవాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యులకు ఫుడ్ ప్రాసెసింగ్ రుణాల గ్రౌండింగ్ ప్రక్రియను బ్యాంక్ మేనేజర్లతో సమన్వయం చేసుకొని వేగవంతం చేయాలని ఆదేశించారు.ప్రతి మండలంలో రుణాల లక్ష్యాలను పూర్తిచేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. అలాగే, జిల్లాలో మహిళ శిక్షణల సంస్థ 'విహబ్' ఆధ్వర్యంలో మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. విహబ్ శిక్షణల కోసం నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం మహిళలను సమీకరించి శిక్షణలకు హాజరయ్యేలా సెర్ప్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు.సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి అన్ని రంగాల్లో జిల్లాను అగ్రభాగంలో నిలపాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే.కాళిందిని, అదనపు డి.ఆర్.డి.ఓ బి.రవీందర్, డిపిఎంలు వెంకటరమణ, సంజీవ్, స్త్రీనిధి ఆర్ఎం దుర్గాప్రసాద్, ఏపీఎంలు, స్త్రీనిధి మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా ఇంటర్ విద్యార్థికి కలెక్టర్ చే సన్మానం




కథలాపూర్ ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర)

ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన కేజీబీవీ కథలాపూర్ విద్యార్థిని డి.దీప (485/500) కు జిల్లా అధికారులు సన్మానించి అభినందించారు.మరింత ఉన్నత చదువులకెళ్ళని ఆకాంక్షించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్, అడిషనల్ కలెక్టర్,జిల్లా విద్యాధికారి, కళాశాల ప్రిన్సిపాల్ లావణ్య తదితరులు అధికారులు ఉన్నారు.

## సోషల్ మీడియా ఉపాధ్యక్షుడిగా నాళ్ల చారి నియామకం

విజన్ ఆంధ్ర, ముస్తాబాద్



బీసీ సాధికారిక సంఘం సోషల్ మీడియా రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడిగా నాళ్ల చారి నియ మితులయ్యారు. ఈ నియామకాన్ని బీసీ సాధికారిక సంఘం యూత్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగని మనోహర్ ప్రకటించారు. ఈ సందర్భంగా నాళ్ల చారి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య, ఉత్తర తెలంగాణ జిల్లాల అధ్యక్షుడు పులాసు నరేందర్, స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగని మనోహర్‌లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఇకపై రానున్న రోజుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఐక్యత కోసం కృషి చేస్తామని, వారి హక్కుల సాధన కోసం సోషల్ మీడియా వేదికగా నిరంతరం ప్రశ్నిస్తూ పోరాటం కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా బీసీలకు రావాల్సిన 42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.నాళ్ల చారి నియామకంపై సంఘం నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయన సమర్థంగా బాధ్యతలు నిర్వహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

విజన్ ఆంధ్ర, ముస్తాబాద్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామానికి చెందిన 2009--2010 పదో తరగతి బ్యాచ్ మిత్రులు మానవత్వాన్ని చాటుకున్నారు.అదే గ్రామానికి చెందిన కోత్వాల్ సురేష్ తల్లి కోత్వాల్ లక్ష్మి ఇటీవల 11 రోజుల క్రితం మరణించగా, వారి కుటుంబానికి ఆర్థికంగా తోడ్పాటు అందించారు.పదో తరగతి మిత్రులు కలిసి రూ. 20,500 నగదు సహాయం తో పాటు 25 కిలోల బియ్యం సంచిని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ కష్టకాలంలో ఒకరికొకరు అండగా నిలబడటం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.సహాయం అందుకున్న కుటుంబ సభ్యులు పదో తరగతి మిత్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థులు కూడా మిత్రుల ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, వారి ఐక్యత మరియు సహకార భావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.కష్టసమయంలో ముందుకు వచ్చి సహాయం చేయడం ద్వారా మానవత్వాన్ని చాటిన ఈ మిత్రులు గ్రామంలో ప్రశంసలు అందుకుంటున్నారు.

## ట్రాఫిక్ నియమాలే ప్రాణరక్షకాలు



**-డీసీపీ బి. రామ్ రెడ్డి**

పెద్దపెల్లి ఏప్రిల్-16(విజన్ ఆంధ్ర)

రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో బాధ్యత పెంపొందించడం లక్ష్యంగా గురువారం పెద్దపల్లి మండలం ఆర్.కే ఫంక్షన్ హాల్‌లో “అరైవ్ అలైవ్” అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రూరల్ ఎస్ఐ మల్లేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డీసీపీ బి. రామ్ రెడ్డి, ఏసీపీ జి. కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ..ట్రాఫిక్ నియమాలే ప్రాణరక్షకాలు అని, వాటిని పాటిస్తేనే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయవచ్చని తెలిపారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, మొబైల్ వినియోగాన్ని నివారించడం వంటి భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు.మద్యం సేవించి వాహనం నడపడం, నిర్లక్ష్య డ్రైవింగ్ ప్రాణాంతకమని హెచ్చరించిన అధికారులు, ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం పాల్గొన్న వారితో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్వో, ఎంపీడీఓ, ఎంఏఓ, ఇతర ప్రభుత్వ విభాగాల అధికారులు, గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు మరియు సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ వర్గాలకు చెందిన ప్రజల భాగస్వామ్యం అయ్యారు.

## అక్రమ ఇసుక రవాణాపై ఎస్సై తిరుపతి ఉక్కు పాదం

వీణవంక, ఏప్రిల్ 16, విజన్ ఆంధ్ర



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ బస్ స్టాండ్ వద్ద సరైన పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనలో ట్రాక్టర్ డ్రైవర్ మరియు యజమాని ఉడుత కుమార్ (తండ్రి ఆగయ్య, 38 సంవత్సరాలు, పోతిరెడ్డిపల్లి గ్రామం)ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు పోలీసులు. ట్రాక్టర్ ఇంజిన్ నంబర్ టీ ఎస్ 02 ఎఫ్ జి 0831, ట్రాలీ నంబర్ టీ ఎస్ 02 ఇ జి 7137లను సీజ్ చేశారు.ఈ సందర్భంగా వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి మాట్లాడుతూ, సరైన అనుమతులు మరియు పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ రవాణాపై ఉక్కు పాదం కొనసాగుతుందని స్పష్టం చేశారు

# స్వచ్ఛ రామగుండం కోసం అందరూ భాగస్వాములు కావాలి




- స్వంత వాహనాలతో కాలువల పూడిక తొలగింపు...
- రామగుండం మేయర్ మహంకాళి స్వామి

గోదావరిఖని ఏప్రిల్-16(విజన్ ఆంధ్ర)

వర్షాకాలంలో మురుగు నీరు ఇళ్లలోకి చేరకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు కాలువల్లో చెత్త వేయకుండా సహకరించాలని రామగుండం మేయర్ మహంకాళి స్వామి పిలుపునిచ్చారు. స్వచ్ఛ రామగుండం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన సూచించారు.గురువారం 40వ డివిజన్లో వార్డు సందర్శనలో భాగంగా కార్పొరేటర్ కజంపురం జయప్రద రాజేందర్తో కలిసి పర్యటించిన మేయర్, ప్రతి ఏడాది కాంట్రాక్ట్ పనుల్లో నిధుల వృథాను అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.ఉల్లి గడ్డల బజార్లో డ్రైయిన్ ఆక్రమణల కారణంగా పనులకు ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ, ప్రత్యామ్నాయ మార్గాల్లో పూడిక తొలగింపు కొనసాగిస్తున్నామని చెప్పారు. రామగుండం నగర పాలక సంస్థ స్వంత వాహనాలు, పారిశుద్ధ్య సిబ్బందితో కాలువల్లో పూడిక తొలగింపు పనులు చేపట్టి కోట్లాది రూపాయల నిధుల దుర్వినియోగాన్ని నివారిస్తున్నామని వివరించారు.ఈ సందర్భంగా రామన్ వారధి పరిసరాల్లోని ప్రధాన కాలువలో ఏళ్లుగా పేరుకుపోయిన పూడికను యంత్రాలతో తొలగించి ట్రాక్టర్ల ద్వారా తరలించారు. మేయర్, కార్పొరేటర్లు, అధికారులు స్వయంగా శ్రమదానం చేస్తూ పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఇ ఇ. పి వి రామన్ , టి పి ఎస్ నవీన్ , డి . ఇ అఫ్రోజ్ , ఎ . ఇ , జమీల్ ,సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు



## జగిత్యాల జనగర్జనను జయప్రదం చేయాలి

**మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్**

రాయికల్, ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర):

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 20న నిర్వహించనున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జగిత్యాల జనగర్జన సభను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ పిలుపునిచ్చారు. గురువారం రాయికల్ పట్టణంలోని వర్తక సంఘంలో బీఆర్ఎస్ ముఖ్య నేతలు, జీవన్ రెడ్డి అభిమానులతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష మందితో జరగబోయే ఈ సభ ద్వారా ఉత్తర తెలంగాణలో పార్టీ జైత్రయాత్రను జగిత్యాల నుంచే ప్రారంభించాలని కేసీఆర్ నాయకత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రాయికల్ పట్టణంలోని 12 వార్డుల్లో ఇన్చార్జిలను నియమించి విస్తృతంగా జన సమీకరణ చేపట్టాలని సూచించారు.మాజీ మంత్రి జీవన్ రెడ్డి కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్లో చేరిక, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు, అలాగే పెద్దఎత్తున పార్టీ చేరికలు ఈ సభలో ఉండనున్నాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎలిగేటి అనిల్, తురగ శ్రీధర్ రెడ్డి, మ్యాకల రమేష్, కొయ్యేడి మహిపాల్, రాకేష్ నాయక్, మారంపల్లి సాయికుమార్, మహేందర్, దాసరి గంగాధర్, ఏనుగందుల లింగం గౌడ్, బత్తిని భూమయ్య, షాకీర్, మొబిన్, శ్రీకాంత్, దిలీప్, కడకుంట్ల నరేష్, బొంగుని భూమా గౌడ్, కట్ల నర్సయ్య, రామచంద్రం, విక్రమ్, వంశీ, తిరుపతి, రమేష్, నరేష్, షంషీర్, నవీన్, భూమయ్య, గణేష్, రమణ, రాజారెడ్డి, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు

## అరైవ్ అలైవ్"తో అవగాహన

**- రోడ్డు నియమాలపై ప్రతిజ్ఞ.. ఎస్సై తిరుపతి**



వీణవంక: ఏప్రిల్ 16, విజన్ ఆంధ్ర

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల కేంద్రంతో పాటు ఘన్ముక్ల మోడల్ స్కూల్లో ఎస్సై ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై తిరుపతి మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని సూచించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండని వారు వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని, అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు తల్లిదండ్రుల పర్యవేక్షణలో ఉండాలని, ఈతకు లేదా డ్రైవింగ్కు వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఇటీవల పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకు పోస్ట్ కార్డులు పంపించారు. అనంతరం గ్రామస్తులు, విద్యార్థులతో కలిసి రోడ్డు భద్రత నియమాలపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్లపల్లి మహేష్ గౌడ్, మండల విద్యాధికారి శోభారాణి, ప్రధానోపాధ్యాయులు మొయిజ్ బేగ్, పాలకవర్గ సభ్యులు నీల శ్రీకాంత్, వోరెం అవినాష్, రాధాకృష్ణ, సంపత్ రెడ్డి, బాపూరావు, గొడుగు రాజు తదితరులు పాల్గొన్నారు

## వన మహోత్సవానికి విస్తృత కార్యాచరణ ప్రణాళిక

**1.8 లక్షల మొక్కలు నాటడం లక్ష్యం**

**అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ.**

గోదావరిఖని ఏప్రిల్-16(విజన్ ఆంధ్ర)

రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో వన మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జె. అరుణ శ్రీ అధికారులను ఆదేశించారు. గురువారం నగర పాలక సంస్థ కార్యాలయంలో అటవీ శాఖ అధికారుల సమన్వయంతో వార్డు అధికారులకు నిర్వహించిన శిక్షణా సమావేశంలో ఆమె మాట్లాడారు.వర్షాకాలం ప్రారంభంలోనే సుమారు లక్ష 80 వేల మొక్కలను నాటేలా డివిజన్ వారీగా ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. మొక్కలు నాటేందుకు అనువైన స్థలాల గుర్తింపు చేయడంతో పాటు, ఏఏ జాతి మొక్కలు ఎంత మేర నాటాలో సవివరంగా ప్రణాళికలో పొందుపర్చాలని తెలిపారు.అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని కార్యక్రమాలను సమయానికి పూర్తి చేయాలని ఆమె కోరారు.ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఇ ఇ . పి వి రామన్ , డి.ఇ షాభాజ్, ఎ.ఇ.తేజస్విని అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ రహ మతుల్లా, డి ఆర్ ఓ కొమురయ్య , బీట్ ఆఫీసర్ వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు...

రాయికల్, ఏప్రిల్ 17 (విజన్ ఆంధ్ర):




పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుకలు స్థానిక మార్కండేయ ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు తమ విద్యా ప్రస్థానంలో తొలి మెట్టును విజయవంతంగా పూర్తి చేసుకొని, కొత్త దశలోకి అడుగుపెట్టిన సందర్భంగా వేడుకలు ఆనందోత్సాహాలతో నిండాయి.ఈ సందర్భంగా చిన్నారులు పాటలు, శ్లోకాలు, నృత్యాలతో తమ ప్రతిభను చాటుతూ హాజరైన వారిని ఆకట్టుకున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులను అభినందించారు.పాఠశాల ప్రిన్సిపాల్ జె. వేణుగోపాలరావు మాట్లాడుతూ, విద్యార్థులు మంచి విద్యతో పాటు మంచి విలువలను అలవరచుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను చేరాలని ఆకాంక్షించారు.అనంతరం పాఠశాల డైరెక్టర్ జె. తిరుపతిరావు విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేసి వారి కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జమ్మికుంట,కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రులు కు డయాలసిస్ సెంటర్ లు మంజూరు

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్**



విజన్ ఆంధ్ర, జమ్మికుంట ( ఏప్రిల్ 16)

పేదలకు వైద్యం అందించడంలో ముందుండే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా ముందుకు వెళ్తుంది.ఇప్పటికే జమ్మికుంట(15), హుజూరాబాద్ (15) ప్రభుత్వ ఆసుపత్రులకు కలిపి 30లక్షలు కేటాయించగా,తాజాగా హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని జమ్మికుంట,కమలాపూర్ దవాఖానలో దయాలసిస్ సెంటర్ లను మంజూరు చేసింది.ఈ మేరకు వైద్య,ఆరోగ్య శాఖ నుండి అధికారిక ఉత్తర్వులు వెల్లడయ్యాయి.ఇక్కడ దయాలసిస్ సెంటర్ లు కావాలని పేదలు దయాలసిస్ చేసుకోవడానికి ఇతర ప్రాంతాలకు వెళ్లడం ఇబ్బంది అవుతుందని రోగులు వొడితల ప్రణవ్ కు విన్నవించగా,దీన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా కు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఈ విషయమై పలుమార్లు దృష్టికి తీసుకుళ్ళగా,దానికి సానుకూలంగా స్పందించిన మంత్రి దయాలసిస్ సెంటర్లు మంజూరు చేశారు..దీనిపై హర్షం వ్యక్తం చేశారు ప్రణవ్.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు,జిల్లా మంత్రులు,ఇంచార్జి మంత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.పేదలకు అందించే వైద్య,విద్య విషయంలో ముందుంటామని రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొచ్చి అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలిపారు

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 17.04. 2026



## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై మండల స్థాయి సమావేశం నిర్వహణ

కథలాపూర్ ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర)

మండల కేంద్రంలోని ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పై మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్, ఎంపీడీఓ, వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు, కార్యదర్శులు మరియు సిబ్బంది హాజరయ్యారు. సమావేశంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామస్థాయిలో ప్రజలకు అందుతున్న సేవల పురోగతి, పెండింగ్ సమస్యల పరిష్కారం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా అర్హులైన లబ్ధిదారులకు పథకాలు చేరేలా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. ప్రజాపాలన ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామంలో సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని, అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. తాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం వంటి కీలక రంగాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి, సమయానికి పరిష్కరించాలని, అధికారుల మధ్య సమన్వయం పెంచుకోవాలని సూచించారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను ప్రభుత్వ పథకాలపై చైతన్యవంతులను చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా కొన్ని గ్రామాల్లో అమలవుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించి, పనులను నాణ్యతతో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు హెచ్చరించారు. లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు.సమావేశం ముగింపులో మండల అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా తీసుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ మదన్మోహన్ ,ఎంపీడీవో శంకర్, ఏఓ యోగిత ఎంఈఓ శ్రీనివాస్,వైద్యాధికారులు సింధుజ రచన ఏబీఎన్ రాజయ్య, అంగన్వాడీలు ఆశాలు కార్యకర్తలు గ్రామ వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు ఆశ వర్కర్లు గ్రామస్తులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్లకు ఉచిత నేత్ర వైద్య శిబిరం



మేడిపల్లి / భీమారం, ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర) :

మేడిపల్లి మండల కేంద్రంలోని పిఎన్ఆర్ గార్డెన్ లో జగిత్యాల జిల్లా ఎస్.పి, ఐ.పీ.ఎస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు అరైవ్- ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో డాక్టర్ వరప్రసాద్ పాల్గొని ఆటో డ్రైవర్లకు నేత్ర పరీక్షలు చేయడం జరిగింది. అనంతరం ఎస్ఐ శ్రీధర్ రెడ్డి ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత పట్ల సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది

# అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



మేడిపల్లి / భీమారం, ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర) :

మేడిపెల్లి మండల కేంద్రంలోని పి.ఎన్.ఆర్ గార్డెన్ లో మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో నిర్వహించనున్న ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక మండల స్థాయి సమావేశాలను అత్యంత పకడ్బందీగా, ప్రజా పాలన ప్రతిబింబించేలా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశాలు చారిత్రాత్మకంగా నిలిచేలా సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్రం లో జిల్లాను అగ్రగామిగా నిలపాలని, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సంక్షేమ పథకాల వారిగా లబ్ధిదారుల వివరాలను వెల్లడించాలని, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, మహిళలకు రుణాలు, కార్పొరేషన్ల ద్వారా అందించిన రుణాలు, మహాలక్ష్మి పథకం, సన్నబియ్యం పంపిణీ వంటి అంశాలపై అర్హులైన ప్రజలకు ప్రత్యేకంగా వివరించాలని, మండలాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, విద్య, వైద్యం, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం, రైతు సంక్షేమం వంటి రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకోవాలని, అందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని, జగిత్యాల జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా నిలబెట్టే విధంగా సమావేశాలను నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా బాధ్యతాయుతంగా పనిచేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ సమావేశంలో కోరుట్ల ఆర్డీవో జివాకర్ రెడ్డి, మేడి పెల్లి మండలం స్పెషల్ ఆఫీసర్ సురేంద్ర కుమార్, తహసీల్దార్ మునిందర్, ఎంపీడీవో గంగాధర్ , స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశంలో సర్పంచ్ల నిరసన.



విజన్ ఆంధ్ర,

జమ్మికుంట( ఏప్రిల్16).

జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక సమావేశంలో భాగంగా వివిధ గ్రామాల నుండి వచ్చిన సర్పంచులు అధికారులు తమకు సరైన గౌరవం ఇవ్వడం లేదంటూ నిరసన వ్యక్తం చేస్తూ సమావేశం నుండి బయటకు వెళ్లిపోయారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశంలో భాగంగా అధికారులు ప్రజా ప్రతినిధులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో ప్రజాప్రతినిధులు ఎంపీడీవో పద్మావతిని నిలదీశారు. కొద్ది మాసాలుగా అధికారులు ప్రజాప్రతినిధులకు సమచిత స్థానం ఇవ్వడం లేదంటూ సమావేశానికి వచ్చి గంట గడుస్తున్నప్పటికీ వారిని పట్టించుకోవడంలేదని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీడీవో పద్మావతి సర్పంచులతో మాట్లాడి సమావేశ మందిరంలోకి వెళ్లినప్పటికీ హాజరైన అధికారులు మాత్రం ఫోన్లతో కాలక్షేపం చేస్తూ ఉండిపోయారు. సమావేశానికి వచ్చిన అధికారులు జరుగుతున్న విషయాలను గురించి పట్టించుకోకుండా ఫోన్లలో పాలక్షేపం చేయడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేశారు.